ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -276 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 21 జనవరి 2026

# లక్ష కోట్ల పెట్టుబడి..

# లక్ష ఉద్యోగాలు

## ముందుకొచ్చిన రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్ఎంజెడ్

### దావోస్ లో ఆర్ఎంజెడ్ ప్రకటన

- విశాఖ, రాయలసీమలో డిజిటల్
- ఇన్‌ఫ్రా ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు
- సదస్సులో సీఎం చంద్రబాబు కీలక భేటీలు
- ఐబీఎం చైర్మన్ అర్వింద్ కృష్ణతో సమావేశం
- క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు వినతి
- ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ ఓకే
- ఆ దేశ ఆర్థిక మంత్రితో ముఖ్యమంత్రి భేటీ
- గూగుల్ క్లౌడ్ సీఈవోతోనూ సమావేశం
- విశాఖలో ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై చర్చ
- రామ్మోహన్ నాయుడు, లోకేశ్, భరత్ హాజరు




అమరావతి,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. దాదాపు 91,000 కోట్ల రూపాయల పెట్టుబడితో లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్ఎంజెడ్ ముందుకొచ్చింది. దావోస్ ఆర్థిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం, ఆర్ఎంజెడ్ ఈ విషయాన్ని ప్రకటించాయి. డిజిటల్ ఇన్‌ఫ్రా, ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ఆర్ఎంజెడ్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మిగతా 2లో...

# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు

### రాష్ట్ర భూ భాగంలో 2047 నాటికి 50 శాతం గ్రీనరీ

- గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్షాలకు ప్రాధాన్యం
- తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకం
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సన్నద్ధం కావాలి
- అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

అమరావతి,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారంమిగతా 2లో...



# నా బాస్ నబిన్

## మోడీ చమత్కారం

- బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాలయంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం



న్యూఢిల్లీ,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూమిగతా 2లో...

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## ఒక తరం అభివృద్ధి చెందేలా ప్రభుత్వ నిర్ణయాలు

### 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్'పై చర్చలో సీఎం చంద్రబాబు

అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయాలన్న సంకల్పంతోనే వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కుటుంబంలోని ఒక తరానికి మేలు చేయాలన్నారు. తన ఆలోచనలు ఎప్పుడూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపైనే ఉంటాయని చెప్పారు. దావోస్ ఆర్థిక సదస్సులో పలువురు పారిశ్రామికవేత్తలతో ఆయన భేటీ అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంపైమిగతా 2లో...




# ఏఐతో మెరుగైన పాలన

- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం
- ఆసక్తి కనబర్చిన రాయల్ ఫిలిప్స్
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ

హైదరాబాద్,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంమిగతా 2లో...



# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ


### అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం



విజయవాడ,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంమిగతా 2లో...

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

### ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం




హైదరాబాద్,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది.మిగతా 2లో...

# సిట్ ఎదుట 7 గంటలు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును విచారించిన అధికారులు

- నాకు సంబంధం లేదన్న మాజీమంత్రి
- ఆధారాలు ఉన్నాయి కాబట్టే పిలిచామన్న పోలీసులు
- ఉంటే ఆధారాలు చూపాలన్న హరీశ్
- ఏసీపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు, అరెస్టులు
- పరిస్థితి ఉద్రిక్తం.. పలువురిని అదుపులోకి తీసుకున్న అధికారులు


హైదరాబాద్,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రకంపనలు రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావును సిట్ అధికారులు దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. మధ్య మధ్యలో విరామమిస్తూ అధికారులు హరీశ్‌రావుకు ప్రశ్నలు సంధించగా మధ్యలో హరీశ్‌రావు సైతం సిట్ అధికారులకు మిగతా 2లో...



# తదుపరి దర్యాప్తు అవసరమా ?

- వైఎస్ వివేకా హత్య కేసు..
- సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

న్యూఢిల్లీ,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్రశ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకునిమిగతా 2లో...



# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు

(మొదటి పేజి తరువాయి)

వెళగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల



శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బ్జడెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# ఏఐతో మెరుగైన పాలన

(మొదటి పేజి తరువాయి)

తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.
÷ఖఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు




పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీ?లైఫ్ సైన్సెస్?హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# నా బాస్ నబిన్ : మోడీ చమత్కారం

(మొదటి పేజి తరువాయి)

తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం



తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క
కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.
45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# లక్ష కోట్ల పెట్టుబడి..

(మొదటి పేజి తరువాయి)

దావోస్ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. సీఎం చంద్రబాబుతో ఐబీఎం చైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ సమావేశమయ్యారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. రాష్ట్రంలో క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని ఈ సందర్భంగా ఐబీఎం చైర్మన్‌ను చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో పది లక్షల మంది యువతకు ఐబీఎం శిక్షణ ఇవ్వాలని ఈ సమావేశంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లుగా అర్వింద్ వెల్లడించారు. రాష్ట్ర ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఈ సందర్భంగా కురియన్‌కు చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు. విశాఖ, ఉమ్మడి అనంతపురం జిల్లా టేకులోడులో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్ఎంజెడ్ భవిష్యత్ తరం డిజిటల్ ఇన్‌ఫ్రా, ఇండస్ట్రియల్, ఇన్‌ఫ్రా, లాజిస్టిక్స్ పార్కులను ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మంత్రి లోకేశ్, ఆర్ఎంజెడ్ చైర్మన్ సమక్షంలో ఈ ప్రకటన చేశారు. ఆర్ఎంజే సంస్థ 10 బిలియన్ డాలర్ల (రూ.91 వేలకోట్లు) పెట్టుబడితో, లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రతిపాదనలు చేసింది. వీటికి సూత్రప్రాయంగా అంగీకరించారు.విశాఖ కాపులుప్పాడలోని ఫేజ్-1 ఐటీ పార్కులో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పార్కు అభివృద్ధి చేయాలని ఆర్ఎంజెడ్ ప్రతిపాదించింది. పది




మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని పేర్కొంది.విశాఖపట్నం రీజియన్ పరిధిలో ఒక గిగావాట్ సామర్థ్యంతో హైపర్ స్కేల్ డేటా క్లస్టర్‌ను 500 నుంచి 700 ఎకరాల్లో ఏర్పాటు చేస్తామని ఆర్ఎంజెడ్ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు డిజిటల్, ఏఐ వర్క్‌లోడ్‌కు సహకరిస్తుంది. హరిత విద్యుత్తు వినియోగంతో ఈ డేటా క్లస్టర్‌ను నడుపుతామని వెల్లడించింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో టేకులోడు ఇండస్ట్రియల్ పార్కులో 1000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కును స్థాపిస్తామని ఆర్ఎంజెడ్ వెల్లడించింది. ఈ పార్కులో ఇండస్ట్రియల్ యాంకరింగ్, తయారీ పరిశ్రమ, వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ వ్యవహారాలు ఉంటాయని పేర్కొంది.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజి తరువాయి)

చర్చ జరిగింది. భారతదేశం ఇప్పుడు ఉత్పత్తి రంగం వైపు చూస్తోందని, దానిని అందిపుచ్చుకునే దిశగా ఈ సరికొత్త విధానం తెచ్చామని చంద్రబాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునేవారికి మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎంఎ స్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా లోకల్ బ్రాండ్లకు మద్దతుగా ఉంటున్నామని చెప్పారు. గతేడాది మహిళా దినోత్సవం నాడు లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను చేస్తామని ప్రకటించామని, విడతల వారీగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని చెప్పారు.
"నైపుణ్యం ఉన్న మానవ వనరులను కంపెనీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇలా చేయగలిగితేనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలు కూడా అభివృద్ధి సాధిస్తారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగాక ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు బ్రాండింగ్‌నూ మార్కెట్ చేయడం అత్యవసరం. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకూ బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం అన్నారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

(మొదటి పేజి తరువాయి)

కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

# సిట్ ఎదుట 7 గంటలు

(మొదటి పేజి తరువాయి)

రివర్స్ ప్రశ్నలు వేసినట్టు తెలుస్తోంది. ఒకవైపు హరీశ్‌రావును ప్రశ్నించే ప్రక్రియ జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో కొనసాగుతుండగా.. వెలుపల భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు హరీశ్‌రావుకు మద్దతుగా చేసిన నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కార్యాల యం వైపు దూసుకొస్తున్న కార్యకర్తలను సాయుధ పోలీసులు పలుమార్లు వెనక్కి నెట్టేయడం, వినకు ండా తోసుకు వచ్చినవారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించడం వంటి చర్యలు పలుమార్లు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో అందరి దృష్టినీ ఆకర్షించిన హరీశ్‌రావు విచారణ అంకం వివరాల్లోకి వెళ్తే.. ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ ఇచ్చిన నోటీసు మేరకు హరీశ్‌రావు.. ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులు వెంట రాగా మొదట బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు కార్యకర్తలు, నాయకులతో మాట్లాడిన హరీశ్‌రావు తిరిగి జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. వెలుపల వేచి ఉన్న మీడియా ప్రతినిధులకు అభివాదాలు తెలుపుతూ రాజకీయ కక్షతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకే సిట్ అధికారులు తనను పిలిచారనీ, ఇదంతా ఒక డ్రామా అంటూ ఏసీపీ కార్యాలయంలోకి వెళ్లారు. లోపల హరీశ్‌రావు కోసం వేచి ఉన్న సిట్ అధికారులు నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజరు కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ కమాండెంట్ రవీందర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి విచారణను ప్రారంభించారు.
హరీశ్‌రావును మొదట ఎందుకు పిలిపించినట్టో కారణాలు తెలిపిన అధికారులు.. అనంతరం ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటి వరకు తాము విచారించిన అధికారులు మీ పేరునే చాలా సందర్భాల్లో బయటపెట్టారు. ఇందులో మీ పాత్ర ఎంత అని ప్రశ్నించగా.. అందుకు మీ వద్ద ఉన్న ఆధారాలు ఏంటనీ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఓ ప్రయివేటు న్యూస్ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావులు చాలా సార్లు మీరిచ్చిన ఆదేశాలు, పంపిన ఫోన్ నెంబర్లు, తెలిపిన పేర్ల ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిపి, సమాచారాన్ని మీకు పంపినట్టు తెలిపారని సిట్ అధికారులు తెలపగా .. తాను హౌం మంత్రిని కాదనీ, తనకు ఈ విషయంతో సంబంధం లేదని హరీశ్‌రావు సమాధానం ఇచ్చినట్టు సమాచారం. శ్రవణ్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి సేకరించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని భవనంలో అమర్చి ట్యాపింగ్ వ్యవహారాన్ని జరపడం వెనక మీ హస్తం ఉందంట కదా అనే ప్రశ్నకుడ అనేక మంది అనేక విషయాలు చెప్తుంటారు, వాటన్నిటినీ నమ్మేస్తామా అంటూ హరీశ్‌రావు సమాధానమిచ్చినట్టు తెలుస్తోంది. ప్రశ్నల పరంపరను అధికారులు కొనసాగించగా.. నాకు సంబంధం లేనివి, నేను తలదూర్చని, నాకు తెలియని ప్రశ్నలు వేస్తే ఎలా అంటూ హరీశ్‌రావు ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావుతో పాటు తాము ఇది వరకు అరెస్ట్ చేసి ప్రశ్నించిన అధికారులతో హరీశ్‌రావు పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయనీ, ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంతో పాటు అంతకముందు జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో సదరు అధికారులతో పలుమార్లు మాట్లాడిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని సిట్ అధికారులు సూటిగా ప్రశ్నించగాడ కొన్ని సందర్భాల్లో మాట్లాడుతూ ఉంటాం, అంత మాత్రానా తప్పు చేసినట్టా అని కూడా హరీశ్‌రావు అధికారులకు చెప్పినట్టు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అప్పటి డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లను ఎందుకు మీరు ప్రశ్నించరని కూడా హరీశ్‌రావు సిట్ అధికారులను నిలదీసినట్టు సమాచారం.

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

(మొదటి పేజి తరువాయి)

వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# తదుపరి దర్యాప్తు అవసరమా ?

(మొదటి పేజి తరువాయి)

విచారించాలనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.
వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# 108 అంబులెన్స్ లో ఉద్యోగ అవకాశం




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్**

చిత్తూరు జిల్లాలోని 108 అంబులెన్స్ అత్యవసర సర్వీసెస్లో పైలట్( డ్రైవర్) పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని 108 జిల్లా మేనేజర్ మోహన్ బాబు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ జగదీష్ మనోజ్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు పదవ తరగతి చదివి ఉండి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి కలిగి ఉండాలని 35 సంవత్సరాల లోపు ఉన్న వ్యక్తులు అర్హులన్నారు ఆసక్తిగల వ్యక్తులు ఈనెల 21 22 తేదీలలో డీఎంహెచ్వో కార్యాలయం ఓల్డ్ మెటర్నరీ హాస్పిటల్ మున్సిపల్ ఆఫీస్ పక్కన అలిపిరి రోడ్డు తిరుపతి లో హాజరుకావాలని వారు కోరారు.

# టిడిపి పార్టీ నుండి వైయస్సార్ పార్టీ లోకి 20 కుటుంబాలు చేరిక





**చిప్పగిరి, జనవరి, 20,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ పార్టీలోకి మరకట్టు గ్రామం నుండి 20 కుటుంబాలు చేరడం జరిగింది, ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి చెంది వైసిపి పార్టీలోకి మరకట్టు గ్రామ నాయకులు వచ్చి నారని వైసీపీ పార్టీలోకి వచ్చిన వారికి రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ సర్పంచ్ ఎల్లప్ప ఎంపిటిసి,లు వైయస్సార్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

## డ్రోన్ నిఘాతో కొండ ప్రాంతంలో గుట్టు రట్టు




**బనగానపల్లి జనవరి 20 రిపబ్లిక్ (న్యూస్)**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం హుసేనాపురం సమీపంలోని కొండ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. డ్రోన్ నిఘా సహాయంతో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో పేక ముక్కలు, ఒక కారు మరియు రూ. 43,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్న నంద్యాలకు చెందిన లింగామయ్య, రామకృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఉయ్యాలవాడకు చెందిన శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్దముడియంకు చెందిన శంకర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పోలీసులు రావడంతో పేకాట నిర్వాహకులు మల్లేశ్వరెడ్డి, తిరుపం రెడ్డి సహా మరికొందరు పరారైనట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిపై కేసు నమోదు చేసినట్లు బనగానపల్లె టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ విలేకరులకు వెల్లడించారు.

# గోనెగండ్ల సర్కిల్ కార్యాలయంపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

## పెండింగ్ కేసులపై సమీక్ష విజిబుల్ పోలీసింగ్, నేర నియంత్రణపై కీలక ఆదేశాలు




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 20)**

గోనెగండ్ల సర్కిల్ కార్యాలయాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులు, ఫైళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతిపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజల్లో భద్రతా భావన పెంచేందుకు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారికి న్యాయం జరిగేలా సత్వర పరిష్కారం చూపాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీమతి భార్గవి, గోనెగండ్ల సర్కిల్ సీఐ చంద్రబాబు నాయుడు ఎస్పీ తో పాటు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్**

దేవస్థానాలు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని ఏ కొత్తకోటలో అగస్తీశ్వర స్వామి ఆలయ సందర్శన అయిన తర్వాత ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు రాష్ట్రంలో దైవ చింతన పెంపొందించే కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు తలపెడుతున్నారన్నారు. అందులో భాగంగానే టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు రూ 10 నుంచి 30 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఏ ముఖ్యమంత్రి ఇలాంటి చర్యలు చేపట్టలేదని గతంలో టీటీడీ ఆధ్వర్యంలో వైష్ణవ ఆలయాలకు మాత్రమే నిధులు కేటాయించే వారిని ప్రస్తుతం అన్ని ఆలయాలకు అనుమతి లభించింది. అన్నారు తనకు అవకాశం వస్తే పుంగనూరు నియోజకవర్గంలోని దేవస్థానాలన్నీ ఆధునికరించి వాడవాడలా నూతన దేవస్థానాలు నిర్మిస్తే ఎలా చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. పుంగనూరు నానా సాబ్ పేటకు చెందిన ఓం శక్తి మాలధారణ వేసుకున్న భక్తులకు ఇరుముడి సమయంలో దారి ఖర్చులకు గాను ఆయన ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జల్లి మనోహర, మల్లాపురం నరేష్ ,జనసేన నాయకుడు హరి ,తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలి

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు సహకరించాలి -నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 20)**

కర్నూలు నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా నిషేధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ఆయన హెచ్చరించారు.

మంగళవారం నగరపాలక కార్యాలయం నుంచి ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీ వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ హాల్లో 'నమస్తే' కార్యక్రమంలో భాగంగా మురుగునాళాలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత పనులు చేసే కార్మికులకు వ్యక్తిగత రక్షణ కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిత్యజీవితంలో భాగమైపోయిందని, ప్రతి ఇంట్లోనూ అధికంగా కనిపిస్తోందన్నారు. రీ-సైక్లింగ్‌కు పనికిరాని ప్లాస్టిక్ సంచులు అధికంగా వినియోగించి ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే ప్రమాదకరమైన రసాయనాలు, ముఖ్యంగా క్యాడ్మియం, సీసం వంటి పదార్థాలు భూమిలో కరిగిపోకుండా మిగిలిపోతున్నాయని తెలిపారు. దీని వల్ల జంతువులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నాయని, ఏటా భారీ సంఖ్యలో జీవులు ప్లాస్టిక్ కారణంగా నశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకరంగా మారుతుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## జాప్యం లేకుండా గడువులోపు పనులు పూర్తి చేయాలి - నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 20)**

కర్నూలు నగరంలో వివిధ దశల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యానికి ఆస్కారం లేకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్, అకౌంట్స్, అమినిటీస్ కార్యదర్శులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు.

నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభించి, గడువులోపు పూర్తి చేయాలని అమినిటీస్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనుల్లో అనవసర జాప్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

పనులు దక్కించుకుని ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే పనులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. అలాగే పనుల నమోదు, బిల్లుల సమర్పణ, చెల్లింపుల ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా అకౌంట్స్ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్, అకౌంట్స్ విభాగాలు సమిష్టిగా పనిచేసి ప్రతి వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, సూపరింటెండెంట్ మంజూర్ బాష, డీఈఈలు, ఏఈలు, అకౌంట్స్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడబూరు పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

## నేర నియంత్రణకు కఠిన చర్యలు, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశాలు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 20)**

పెద్దకడబూరు పోలీస్ స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, కేసుల దర్యాప్తు పురోగతిపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.


రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై ఆరా తీసిన ఎస్పీ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని సూచించారు. నేరాల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు.

బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు, మహిళా చట్టాలు, నూతన చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ తనిఖీలో ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ సీఐ మంజునాథ్, పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు

# కాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

**అనంతపురం సంక్షేమం, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)**



క్యాన్సర్ బాధితుడికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో అందించారని ఆమె పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ద లింగమయ్య అనే 65 ఏళ్ల వ్యక్తి ఒక సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతున్నాడని ఈ విషయం తెలుసుకున్న నిర్మలమురళి సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ గారికి తెలపడం జరిగిందన్నారు. పురుషోత్తమ మురళీ కృష్ణ క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. మంగళవారం పుట్టినిల్లు ఆశ్రమంలో పురుషోత్తమ మురళీకృష్ణ చేతుల మీదుగా బాధితుడికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోనూ ఆపదలోనే ఉన్నవారికి ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరారు. వీలున్న ప్రతి ఒక్కరు వీలైనంత అవసరం ఉన్నవారికి సహాయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ కు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఏర్పాట్లలో లోపాలు లేకుండా చేయాలి





**మహానంది, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రి, ఉగాది ఉత్సవాల కోసం మహానంది క్షేత్రంలో విద్యుత్ దీపాలు, షామియానాలు, పూల అలంకరణ ఏర్పాట్లకు మంగళవారం సీల్డ్ టెండర్లు నిర్వహించారు. ఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం కార్యాలయంలో టెండర్ బాక్సులను తెరిచారు. విద్యుత్తు దీపాలంకరణ టెండర్లను కోవెలకుంట్ల కు చెందిన శ్రీ వీరభద్ర సప్లయర్స్ వారు దక్కించుకున్నారు. వీటితో పాటు తాత్కాలిక క్యూలైన్ల ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, పూల అలంకరణ కోసం పలువురు షీల్డ్ టెండర్లు వేశారు. టెండర్ల దరఖాస్తులను పరిశీలించి తక్కువ ధరకు కోడ్ చేసిన వారికి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని టెండర్ దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ దేవాలయాల ఈవో జనార్దన్, ఏఈఓ మధు, సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ పూజలు





**మహానంది, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)**

మహానందీశ్వర స్వామి సన్నిధిలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ మంగళవారం రాత్రి పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం అధికారులు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటి దందాల చిట్టా

## దందాల చిట్టాను బహిర్గతం చేసిన శ్రీదేవి

**నగర ప్రజల ధన మాన ప్రాణాలకు దిక్కెవరు -మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి డిమాండ్**

**వైద్యురాలి భర్త పై ఎమ్మెల్యే దగ్గుపాటి బండ బూతులు -జిల్లా ఎస్పీ కేసును సుమోటోగా తీసుకోవాలి**





**అనంతపురం ప్రతినిధి, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో దండుపాళ్యం బ్యాచ్ ఏ రోజు ఏ ఇంటి మీద పడుతుందో, ఎవరి భూములు కబ్జా అవుతాయో, ఎవరి ధన, మాన, ప్రాణాలు దోపిడీ అవుతాయో తెలియకుండా ఉందని వైయస్సార్సీపి మహిళా విభాగం జిల్లా ప్రెసిడెంట్ శ్రీదేవి పేర్కొన్నారు. నగరంలోని వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉదయం 11:30 గంటలకు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.

### పార్టీ వారికే రక్షణ లేదు మరి సామాన్యులకు రక్షణ ఉందా

ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ నగర ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, స్థిరాస్తి ఉన్న ప్రజలు మీ భూములు, మీ ఆస్తులు సక్రమంగా ఉన్నాయో లేదో సంబంధిత కార్యాలయాలలో తప్పనిసరిగా ప్రతి నెల సరిచూసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బంగారం ధరించిన మహిళలు వాకింగ్ చేసేటప్పుడు, ఏదేని పనిమీద వెళ్లేటప్పుడు జాగ్రత్తగా కొంగు కప్పుకొని వెళ్లాలని సూచించారు. సంబంధిత పోలీసులు సూచించారో లేదో తెలియదు కానీ వైయస్సార్సీపి మహిళా విభాగం తరఫున మేము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 19 నెలల్లోనే అనేక దందాలు, దోపిడీలకు దగ్గుపాటి ఎమ్మెల్యే పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరశైవ లింగాయత్ చైర్మన్ స్వప్న టిడిపి సొంత పార్టీ నాయకురాల ఆస్తిని కబ్జా చేశారని, మీ సొంత పార్టీ వారికే రక్షణ లేదు మరి సామాన్య ప్రజలకు రక్షణ ఉందా అని నిలదీశారు. నగరంలోని ఒక ముస్లిం మైనార్టీ కి చెందిన ఆసుపత్రి వైద్యురాలి భర్తను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బండ బూతులు తిడుతుంటే, జిల్లా ఎస్పీ జగదీష్ ఆ కేసును సుమోటోగా తీసుకొని... ఎందుకు ప్రజలకు ధైర్యం కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే వైద్యురాలు భర్త అవే బండ బూతులు ఎమ్మెల్యే గారిని తిట్టింటే మీరు తల ఎక్కడ పెట్టుకుంటారు అని ఆమె ప్రశ్నించారు. మహిళా వైద్యురాలను మాట్లాడడం సరైంది కాదని, ఆడవాళ్లు ఎవరైనా ఆడవాళ్లే కదా మరి ఎందుకు బూతులు మాట్లాడుతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు.

### దందాలు, అక్రమ వసూళ్లు, దుర్మార్గాలు

మీకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరి ఏం చేస్తున్నారో తెలియదు కానీ, ఎవరైతే డబ్బుని ముట్ట చెప్పారో వారికి ఎమ్మెల్యే పదవులు అప్పనంగా అప్పగించి మీరు చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ప్రజలు మీకు అవకాశం ఇస్తే ... వాటిని సద్వినియోగం చేసుకోకుండా నగరంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల నుంచి కార్పొరేట్ వ్యవస్థల వరకు దందాలు, అక్రమ వసూళ్లు, దుర్మార్గాలు పెచ్చు మీరి పోతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతపురం నగర ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయాలన్నారు.

### స్వర్గీయ రామారావు కోడలను బండ బూతులను తిట్టారే

మొన్నటికి మొన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి కోడలని బండ బూతులు తిడుతుంటే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. ఆరోజు మీరు ఏమి చేయలేదు కాబట్టే ఈరోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దాడులు దౌర్జన్యాలతో పెచ్చు మీరు పోతున్నారన్నారు. స్వర్గీయ రామారావు కోడలను బండ బూతులను తిట్టారే. అదే ఇప్పుడు హరికృష్ణ ఉండి ఉండుంటే దగ్గుపాటి ప్రసాద్ తాట తీసేవారని హెచ్చరించారు. హరికృష్ణ లేరు కాబట్టే జూనియర్ ఎన్టీఆర్ ను, అతని తల్లిని నోటికి వచ్చినట్లు మాట్లాడారన్నారు.

### గంజాయి, మద్యం మత్తులో యువత పెడదారి

రుద్రంపేట పంచాయతీలో ఉన్న ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్ పై డబ్బులు కోసం విచక్షణారహితంగా కొట్టారని మండిపడ్డారు. ఎప్పుడూ అనంతపురం నగరంలో జరగని ఒక సంఘటన గంజాయి మత్తులో ఒక సీఐపై విచక్షణ రహితంగా పొడిచారని, యువత దారెటు పోతుందో అర్థం కాని పరిస్థితి నగరంలో ఏర్పడిందని ఆమె ఆగ్రహించారు. నగరంలో గంజాయి, మద్యం మత్తులో యువత పెడదారి పట్టిందని, నగర ప్రజలు ప్రజాస్వామ్యంలో నివసించేటట్టు లేరని ఆమె తూర్పారబట్టారు. అనంతపురంలో పేకాటరాయుళ్లు పెచ్చు మీరి పోతున్నారని, వాటితో మహిళల తాళిబొట్లు తెగిపడుతున్నాయని ఆమె దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల్లో ఒక్క మహిళ కైనా ఉపాధి కల్పించారా, ఏ ఒక్క మహిళకైనా ఆదరణ కల్పించారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల మీద అకృత్యాలు, మహిళలను రోడ్లలో కొట్టడం ఏమి గౌరవిస్తున్నారని మహిళలను అని ప్రశ్నించారామే. రిటైర్ అయ్యే వయసులో సెటైర్లేమని హెచ్చరించిన ఒక టిడిపి నాయకురాలి మాట్లాడిన వాటి పై .... మా పెద్దాయనకు ఆ హుందా... ఆ గౌరవం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కి ఎప్పుడొస్తుందని మీరు మా నాయకుడు కాలి గోటితో సమానమని ఆమె విరుచుకుపడ్డారు. ఒక మహిళ వైద్యురాలిపై బూతులు మాట్లాడిన వాటి మీద, ఎగ్జిబిషన్లో జరిగిన గొడవ మీద, వైన్ షాప్ ను తగులు పెట్టిన వాటి మీద మీరు మాట్లాడండని టిడిపి మహిళా వారిపై ఆమె ఆగ్రహించారు. వైన్ షాప్ ను తగలబెట్టారంటే వాటి మూలాలను వెతకాలని, వైన్ షాప్ కు ఒక్కడు టెండర్ వేస్తే భాగమిస్తావా.. చస్తావా అంటూ ఆ ఒక్కడిని కూడా బతకనీరా అని దుయ్యబట్టారు. మందుకు డబ్బులు వేసిన వాటిని తిరిగి ఇవ్వమని అడిగితే షాప్ ను తగలపెడతారా.... తగలబెట్టిన వాటిని వెనకాల మూలాలు ఏమిటో పోలీసులు గమనించాలన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేసి ప్రజల్లోకి రండి గెలుస్తురు అని నోరు మూసుకోవాలని, ఇంకొక్కసారి ప్రజలను మాట్లాడితే మహిళా విభాగం తరఫున మహిళలంతా ఏకమై ముట్టడిస్తామని హెచ్చరించారు. జూనియర్ ఎన్టీఆర్ వారి అమ్మను మాట్లాడినప్పుడు కేవలం టిడిపి కార్యాలయాన్ని మాత్రమే ముట్టడించారు. వైయస్సార్సీపి మహిళా విభాగం తరఫున ముట్టడిస్తే మమ్మల్ని ఆపడం పోలీసుల తరం కాదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్డి గుర్రాళ్లకు పళ్ళు తోముతున్నారని, నగరంలో జరుగుతున్న అరాచకాలు రాజ్యమేలుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఏం చేస్తున్నారని నీకు నిజాయితీ ఉంటే

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను సస్పెండ్ చేసి మీ నిజాయితీనే నిరూపించుకోవాలన్నారు. కనీసం త్రిసభ్య కమిటీని నియమించాలని, కనీసం ఎక్స్ప్లేషన్ అడగండి కనీసం ఏమీ అడగలేదు అంటే ఇన్ని దందాలు ఇన్ని దారుణాలకు మీరే కారణమన్నారు. ఇలాగే రిపీట్ అయితే కమ్యూనిస్టు అక్క చెల్లెమ్మలు ఇంటి గోడలు పగలగొడతాం అని చెప్పడం జరిగిందని అవన్నీ కచ్చితంగా జరిగి తీరుతాయన్నారు. జూనియర్ ఎన్టీఆర్ కాదు గమ్మున ఉండడానికి... అది మీ ఇంటి సమస్యని అనుకున్నామని.. ఇది ప్రజల సమస్యని, ప్రజా సమస్య అని ఇది ప్రజా ఉద్యమమని, మహిళలు ఉద్యమించినారంటే... మహిళా శక్తి అంటే ఏమిటో నిరూపిస్తామన్నారు.

### యూట్యూబ్ జర్నలిస్ట్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

వైయస్సార్సీపి మహిళలు కూడా ఎవరో భూ కబ్జాల్లో ఉన్నారని ఒక యూట్యూబ్ జర్నలిస్ట్ అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి మహిళలు ఎవరైనా ఉంటే మరి మీరే వాటిని బయట పెట్టాలి లేదంటే మీరే వైఎస్ఆర్సిపి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైయస్సార్సీపి మహిళలు భూకబ్జాల్లో ఉన్నారనే విషయాన్ని మాట్లాడేటప్పుడు మంచి చెడులను ఆలోచించి మాట్లాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్, టౌన్ జనరల్ సెక్రటరీ జెసి ప్రసన్నలక్ష్మి, టౌన్ సెక్రటరీ సుగుణమ్మ, జిల్లా సెక్రటరీ భారతి, జిల్లా జనరల్ సెక్రటరీ శోభ బాయ్, టౌన్ సెక్రటరీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

---

# ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సేవలు మరువలేనివి

## బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకి ఘన సన్మానం

**అనంతపురం ప్రతినిధి, జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):**

బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ,అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి మంగళవారం అహుడ చైర్మన్ టిసి వరుణ్ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, అహుడ అధికారులు పాల్గొన్నారు.

### ప్రజలకు సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటారు

ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ బదిలీపై వెళ్లడం ఊహించలేదని, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నామని, ఆయన సేవలు మరువలేనివన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో కలిసిమెలిసి పనిచేయడం జరిగిందని, ఇది తాను జీవితాంతం గుర్తించుకునే విషయమన్నారు. ప్రజలకు సేవ చేయడంలో అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ ముందు వరుసలో ఉంటారని, అహుడ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని, రాష్ట్రస్థాయిలో అహుడ ప్రధానంగా ఎదిగిందన్నారు. అహుడకి మంచి ల్యాండ్ బ్యాంక్ వచ్చేలా చర్యలు తీసుకున్నారని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### అందరూ మంచిగా సహకారం అందించారు

ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్





చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ తాను అహుడ వైస్ చైర్మన్ గా పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆ సమయంలో అధికారులు, సిబ్బంది అందరూ మంచిగా సహకారం అందించారని ఇందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతకుముందు చాలా తక్కువ టీంతో అహుడ ఉందని, ఐదారు నెలల కిందట కొత్తగా అధికారులు, సిబ్బంది వచ్చారని, ఛైర్మన్, సెక్రెటరీ, అందరూ తనకు చాలా చక్కగా సహకారం అందించారన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ కష్టపడి పనిచేయడం కొనసాగించాలని సూచించారు. అహుడలో పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

### అహుడకి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు

ఈ సందర్భంగా అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అహుడలో వైస్ చైర్మన్ గా శివ్ నారాయణ్ శర్మ గారు బాధ్యతలు స్వీకరించిన వాటి నుంచి పరిపాలన, రెవెన్యూ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ నూతనంగా సిబ్బందిని నియమించారని, బిల్స్, స్టాఫ్ అరియర్స్ పరిష్కారం చేశారని, అహుడకి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, జిల్లాలో రాష్ట్రంలోనే లేనివిధంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు మంచి పేరు వచ్చిందని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి ఛైర్మన్, సెక్రెటరీ, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హృషికేష్ ని సన్మానించిన బండారు అనిల్



**అనంతపురం ప్రతినిధి, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ ఎన్ జి జి ఓ ఎన్నికలల్లో ఇటీవల జరిగినజిల్లా జాయింట్ సెక్రెటరీగా స్టాంప్స్, రజిస్ట్రేషన్స్ శాఖలో హృషికేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం డిఐజి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కె. హృషికేష్ గారిని సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి బండారు అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది.

### సంక్షేమ కార్యక్రమాలలో ఆయన పాత్ర ప్రశంసనీయం

ఈ సందర్భంగా కంబదూరు జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిబద్ధతతో పనిచేస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం అంకితభావాన్ని చాటుకున్న జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడం ఉద్యోగ వర్గాలకు గర్వకారణమని తెలిపారు. ఉద్యోగుల హక్కులకు పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాలలో ఆయన పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు కార్యాలయ విధుల్లోనూ నిబద్ధత నిడారంబరమైన సేవ పతంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి. తిరుమలయ్య , రాప్తాడు నియోజకవర్గ వైయస్సార్సీపి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు జె. ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములు దళితులకే చెందాలి

## రీసర్వే పేరుతో దళితుల భూముల్లో మోసం చేస్తే సహించం -పోలీసులు దళితులకే న్యాయం జరిగే విధంగా చూడాలి

### --రెవిన్యూ ఉన్నతాధికారులు మరియు సర్వేయర్లపై ప్రత్యేక నిఘ

**ఎమ్మిగనూరు, జనవరి, 20,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ రిసర్వే విస్తృతంగా జరుగుతున్న క్రమంలో దున్నుకున్న వాడిదే భూమి అన్నట్టుగా కొందరు రెవెన్యూ అధికారులు అగ్రకులాలకు వత్తాసు పలుకుతూ దళితుల భూములు కొలతల్లో మార్పులు చూపిస్తున్నారు. రాజకీయ అండదండలు మరియు డబ్బు అహంకారం ఉన్నవారికి రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతూ దళితుల భూముల్లో సాగు ఉన్నంతవరకే రిపోర్ట్ తీసుకుని మిగిలిన భూమిని పక్క పొలం వారికి ఎక్కించి సాగులో లేరని వ్యంగ్యంగా మాట్లాడడం సబబు కాదని హెచ్చరించారు. దళితులను పదే పదే తమ కార్యాలయాలకు తిప్పుకుంటూ వారి సమయాన్ని వృధా చేయడమే కాకుండా తీవ్ర ఇబ్బందులు మనోవేదనకు గురి చేస్తు గ్రామాల్లో మధ్యవర్తిత్వ దళారుల చేతిలో నలిగిపోతున్నారని కాస్తో కూస్తో సంపాదించుకున్న సొమ్మును సైతం దళారులు మరియు అధికారుల చేతిలో పెట్టిన న్యాయం జరగడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు దళారులకు వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి అనుభవంలో ఉన్న లేకపోయినా దళితుల భూమి దళితులకే చెందేట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని సమతా సైనిక్ దళ్ రంగయ్య గారు డిమాండ్ చేశారు. నిరుపేద దళితులను టార్గెట్ చేసుకొని కొనసాగుతున్న ఈ అక్రమ రీసర్వే లను అవసరమైతే అడ్డుకుంటామని రంగయ్య గారు తెలిపారు. పోలీసు వారు కూడా దళితుల భూమి పట్ల సహకరించి



సమన్యాయం చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ భూములు కూడా రక్షణ లేకుండా పోయిందని ప్రస్తుత రీసర్వే లో భూమి ఎలా తక్కువ చూపిస్తారని ప్రశ్నించారు. రికార్డుల ప్రకారం దళితులకు ఎంత భూమి ఉందో అంత భూమికే రిసర్వ్ చేసే రిపోర్ట్ ఇవ్వాలని సమతా సైనిక్ దళ్ సైనికులు డిమాండ్ చేశారు. రైతుల పేదరికమే అధికారులకు అలుసుగా అనిపించింది కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా సమతా సైనిక్ దళ్ సైనికులతో సర్వే చేస్తున్న అధికారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అక్రమాలకు పాల్పడినట్టు ఆధారాలు దొరికితే ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదని ఈ విషయం అధికారులు గుర్తించుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం మారిన కాల పరిమితిలో సమాచార హక్కు చట్టం ద్వారా ఇప్పటికే ఆన్లైన్ మ్యుటేషన్లు మరియు రద్దుపరిచిన మ్యుటేషన్ల వివరాలు ఆన్లైన్ ఈ పాసు పుస్తకాలు వివరాలు అన్ని రెవెన్యూ ఆఫీసుల నుండి సమతా సైనిక దళ్ సేకరించిందని ఇకపై దళితులను హింసించిన మనోవేదనకు గురిచేసిన రెవిన్యూ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని రంగయ్య తెలిపారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి సమతా సైనిక్ దళ్ తరపున లేఖ రాస్తున్నట్టు రంగయ్య గారు తెలిపారు. నిజంగా అన్యాయం జరిగిన రైతులు సమతా సైనిక్ దళ్ ను ఆశ్రయించవచ్చని రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సమతా సైనికులు దళిత నాయకులు పాల్గొన్నారు.

# లా విద్యార్థిని బలవన్మరణం

**అనంతపురం క్రైమ్, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** విజయనగర న్యాయ కళాశాలలో చదువుతున్న భావన అనే విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న ఓ హాస్టల్ లో ఉంటూ విద్యనభ్యసిస్తోంది. మంగళవారం విద్యార్థిని భావన హాస్టల్లో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ... మృతురాలి స్వస్థలం అనంతపురం జిల్లా రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామం అని పోలీసులు తెలిపారు. విజయనగర న్యాయ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థిని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు.




# ప్రమాద బీమా చెక్కులను అందజేసి పల్లె

**శ్రీ సత్య సాయి క్రైమ్, జనవరి 20,( రిపబ్లిక్ న్యూస్):** బుక్కపట్నం మండలం కృష్ణాపురానికి చెందిన రైతులు వడ్డే శేషప్ప ,కిష్టప్ప లు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ప్రమాద బీమా ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కృష్ణాపురం పంచాయతీలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కృష్ణాపురం సహకార సొసైటీలో పంట రుణాలు పొంది ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిందడంతో కిసాన్ పథకం ద్వారా ప్రమాద బాధిత రైతులు కుంచెపు శేషప్ప కుమారుడు హరీష్ కు ఒకొక్కరికి రూ. 2 లక్ష రూపాయలు,కిష్టప్ప భార్య జయమ్మకు రూ. 2 లక్ష రూపాయల చొప్పున ఆర్థిక బీమా పరిహార చెక్కులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటారనీ ,స్థానిక ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో రైతులకు త్వరగా ఆర్థిక సాయం అందించినందుకు బాధిత కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్క పట్నం మండల టీడీపీ నాయకులు సింగల్ విండో అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు , ఆంజనేయులు ,మాజీ సర్పంచ్ నారాయణస్వామి ,లక్ష్మీనారాయణ ,గోపాలపురం గంగాధర్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పన్నులే నగర ప్రగతికి పునాది

## మొండి బకాయిదారుల ఆస్తుల సీజ్ -అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్ జనవరి 20)** ప్రజలు చెల్లించే పన్నులే నగర అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కొత్త బస్టాండ్, బి.క్యాంపు తదితర ప్రాంతాల్లో పన్నుల బకాయిలు చెల్లించని మొండి బకాయిదారుల ఆస్తులను నగరపాలక అధికారులు సీజ్ చేశారు.

పన్నులు సకాలంలో చెల్లించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నగరాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, రెవెన్యూ అధికారులు జునైద్, స్వర్ణలత, వాజిద్, రెవెన్యూ



ఇన్‌స్పెక్టర్లు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన మొండి బకాయిదారుల వివరాలు:

ఎన్. పెద్ద యెల్లప్ప
అసెస్మెంట్ నెం: 1016004397
బకాయి: 1,03,858
బి. ఇబ్రాహీం సాహెబ్
అసెస్మెంట్ నెం: 1016030701
బకాయి: 34,696
జి. విజయ భాస్కర్ రెడ్డి
అసెస్మెంట్ నెం: 1016059061
బకాయి: 3,41,100
మొహమ్మద్ ఇస్మాయిల్




అసెస్మెంట్ నెం: 1016005821
బకాయి: 80,406
మెహబూబ్ అలీ ఖాన్
అసెస్మెంట్ నెం: 1016054600
బకాయి: 3,77,104
మెహబూబ్ అలీ ఖాన్
అసెస్మెంట్ నెం: 1016054599
బకాయి: 56,028
డి. సుజాత విక్రమ్
అసెస్మెంట్ నెం: 1016068759
బకాయి: 7,91,430
కాంచి రాఘవేంద్ర కడిమిసెట్టి వెంకట సాయి రత్న
అసెస్మెంట్ నెం: 1016068756



బకాయి: 3,89,019
డి. విజయ విక్రమ్
అసెస్మెంట్ నెం: 1016073553
బకాయి: 3,33,419
డి. విజయ విక్రమ్
అసెస్మెంట్ నెం: 1016068755
బకాయి: 3,19,372
డి. విజయ విక్రమ్
అసెస్మెంట్ నెం: 1016073557
బకాయి: 2,26,952
డి. విజయ విక్రమ్
అసెస్మెంట్ నెం: 1016073558
బకాయి: 1,93,380

# మెదక్ మున్సిపాలిటీ 10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో వనం వెంకటేశం లత

### ఆశీర్వదించండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 20( రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లా మెదక్ మున్సిపల్ పరిధిలో 10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరిలో వనం వెంకటేశం లత కాంగ్రెస్ పార్టీ స్థానిక యువ డైనమిక్ లీడర్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ గారి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారి మెదక్ పట్టణంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మరియు జూనియర్ నాయకుల ఆశీస్సులు మాపై ఉంటాయని నమ్మకంతో 10వ వార్డ్ కౌన్సిలర్ గా వార్డులో ప్రజలకు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమయపాలనతో అందించే దిశలో ముందుండి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే గారి సహకారంతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరితోకలుపు మెలుపుగా ఉండి సోదర భావంతో చిన్న పెద్ద తేడా లేకుండా వార్డులో చిన్న సమస్య తలెత్తకుండా చూసుకుంటూ మీ అందరి ఆశీస్సులు నాపై ఉంటాయని కోరుకుంటూ 10వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వనం వెంకటేశం లత



# బైండోవర్ కేసు నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తి అరెస్ట్

### 30 రోజులు జైలు శిక్ష

### గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున

**నంద్యాల క్రైం, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** గతంలో పలుకేసులలో ముద్దాయిగా ఉంటూ ఇప్పటికీ సుమారు 8 నెలల క్రిందట అనగా 24-04-2025 తేదీ రాత్రి సమయాలల్లో నంద్యాల టౌన్ కు చెందిన కొంత మంది వ్యక్తులతో కలసి అనుమానాస్పదముగా గడిగరేవుల గ్రామంలో తిరగుతూ గ్రామస్తులతో గొడువపడి వుండగా ముద్దాయిని గడివేముల పోలీసు వారు ఎటువంటి చట్ట వ్యతిరేకకార్య కలాపాలలో పాల్గొనకుండా సత్ప్రవర్తన కల్గి ప్రజా శాంతికి భంగం కల్గించకుండా వుండాలని గడివేముల తహశీల్దార్, మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా ముద్దాయి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా ఒక సంవత్సర కాలం సత్ప్రవర్తన కల్గి వుంటానని ఒప్పుకోవడం జరిగింది. ఈ సంవత్సరకాలంలో ఏదైనా నేరం చేసిన యెడల నేను .1,00,000/-( అక్షరాల ఒక లక్ష




రూపాయలు) చెల్లించుటకు సమ్మతించి స్వంత పూచీకత్తు ఇవ్వడం జరిగింది. ముద్దాయి పై బైండోవర్ కేసు నిబంధనలను ఉల్లంఘించి నంద్యాల మండలం కొత్తపల్లే గ్రామంలో ఒక వ్యక్తి పై దాడి చేసిన వుండి నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ నందు 03.12.2025 వ తేదీ కేసు పెట్టగా ముద్దాయి సదరు కేసులో జైలు కు వెళ్ళి వచ్చినందున కేసులోని ముద్దాయిని గడివేముల తహశీల్దార్, మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ వద్ద




హాజరుపరచగా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత నిభందన 141 1(బి) ప్రకారము సత్ప్రవర్తన ఉల్లంఘన నోటీస్ యిచ్చి మీరు రూ.1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) చెల్లించమని తెల్పగా ముద్దాయి సదరు ఉల్లంఘన నోటీస్ లో తెల్పిన మేరకు రూ .1,00,000/-( అక్షరాల ఒక లక్ష రూపాయలు) ను చల్లించలేను అని తెల్పినందున గడివేముల తహశీల్దార్, మండల కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ యిచ్చిన ఉత్తర్వుల మేరకు ముద్దాయిని మంగళవారం తహసీల్దార్ చేసింది కార్యాలయం వద్ద గడివేముల గ్రామం, మండలము నందు అరెస్టు చేసి నంద్యాల సబ్ జైల్ కు పంపడమైనది.

# 2005 ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించేదాకా పోరాడుతాం: సిపిఎం

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (2005) యథావిధిగా కొనసాగించేదాకా పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ అన్నారు. స్థానిక సుందరయ్య భవన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది, సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం, విబి జి రామ్ జి రద్దు చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, జి .రామకృష్ణ, కె.వి నారాయణ, ఎం. డి. అంజిబాబు, ఎం. డి .ఆనంద్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు బి నాగన్న పాల్గొన్నారు. అనంతరం గౌస్ దేశాయ్ గారు మాట్లాడుతూ కార్పొరేట్లకు ,పెత్తందారులకు, ఊడిగం చేసే ఈ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేస్తుందని ఆయన విమర్శించారు. గ్రామీణ పేదలు వలసలు వెళ్లకుండా గ్రామాల్లోని ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతూ వారి కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ చట్టాన్ని 2005లో యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల డిమాండ్ తో ఈ చట్టాన్ని తెచ్చారని అలాంటి చట్టాన్ని మార్పు చేసే ప్రయత్నం చేశారు. ఉపాధి హామీ కూలీలకు హక్కుగా ఉన్న పథకాన్ని బిక్షగా మార్చారాని ఆయన అన్నారు. పేరుకు మాత్రం 125 రోజులు పని దినాలు కల్పిస్తామని ప్రచారం చేస్తూ 60 శాతం నిధులు కేంద్రం భరిస్తాం 40% నిధులు రాష్ట్రాలు భరించాలని రాష్ట్రాల పైన భారం మోపారు, ఉపాధి హామీ చట్టానికి కేంద్రమే నిధులు వెచ్చించాల్సి ఉన్న రాష్ట్రాలపై భారం మోపి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు, చట్టం గా ఉన్న పథకాన్ని, స్కిమ్ గా మార్చారాని స్కీమును ఎప్పుడైనా తొలగించే అవకాశం ప్రభుత్వం చేతిలో ఉందని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. పని గ్యారంటీ లేదు, వేతనాలు ఎప్పుడు చెల్లిస్తామని స్పష్టత లేదు, బడ్జెట్ ఎంత కేటాయిస్తామని స్పష్టత లేదు, పని అడిగే హక్కు లేదు, కేంద్రం దయాదాక్షిణ్యాల పైన పేదవారు ఆధారపడేలాగా విపి జి రామ్ జి ని తీసుకొచ్చారని తక్షణం దాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు గ్రామాలకు వెళ్లి ఉపాధి హామీ చట్టం గురించి పేదలకు చైతన్యపరిచి ప్రభుత్వం పైన తిరుగుబాటు వచ్చేలాగా ప్రజల్ని ఐక్యం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని వారు అన్నారు. ఉపాధి హామీ పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమంలో కర్నూలు జిల్లా ప్రజానీకాన్ని ఐక్యం చేయడం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల పర్యటనలు చేస్తున్నామని వారు అన్నారు




## రామచంద్రపురం బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రోజు రోజుకి ట్రాఫిక్ తీవ్రత పెరగడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

### సుంకు వినయ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్



ఆందోల్ ప్రతినిధి జనవరి 20( రిపబ్లిక్ న్యూస్

పాఠశాలలకు మరియు కళాశాలలకు మరియు ఉద్యోగాలకు వెళ్లే వాళ్ళు అక్కడ రోడ్డు దాటడానికి చాలా ఇబ్బంద పడుతున్నారు. ముఖ్యంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రైవేట్ కంపెనీ బస్సులు మరియు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నిలుపుతున్నందుకు ప్రజలు రోడ్డు దాటడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజుల క్రితం 26 ఏళ్ల అమ్మాయి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అమ్మాయి అక్కడికక్కడే మృతి చెందింది. గతంలో కూడా ఆ రోడ్డుపైన చాలా ప్రమాదాలు జరిగాయి. మళ్లీ అలాంటి ప్రమాదాలు



జరగకుండా, పాదాచారులు సురక్షితంగా రోడ్డు దాటాలంటే ఒక ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని మరియు ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ని అక్కడ నియమించాలని మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రైవేట్ బస్సులు నిలవ నిలవకుండా చూడాలని, ఈరోజు గచ్చిబౌలి లో ఉన్న ట్రాఫిక్ డిసిపి ఆఫీసులో మరియు రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది రామచంద్రాపురం బస్టాండ్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ ని నియమిస్తామని చెప్పడం జరిగింది మరియు ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో సుంకు రాజేందర్ గారు, సుంకు నరసింహ గారు, సుంకు సాయి గారు, పాల్గొనడం జరిగింది

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను అభినందించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**రాయికల్ పట్టణం జనవరి 20( రిపబ్లిక్ న్యూస్)**
మంగళ వారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్లు పాల్గొని జగిత్యాల జిల్లా కేంద్రంలో 235 కోట్ల తో నిర్మించనున్న 450పడకల హాస్పిటల్ కు మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ చేసారు
అలాగే23.5 కోట్ల తో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభిశీచరు..3 కోట్ల తో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ప్రారంభిశీచారుమెడికల్ కాలేజీదగ్గర 1.5 కోట్ల తో టిఆర్ నగర్ లో ప్రభుత్వ వయో వృద్ధుల సదనం ప్రారంభిశీచారు తగానంతరం మంత్రి అడ్డు అల్లూరి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యరీత్యా జిల్లా వ్యాప్తంగా అందరికీ ఉపయోగపడే విధంగా ఈ 4 పడకల ఆసుపత్రిని భూమి పూజ చేయడం సంతోషకరంగా ఉంది అలాగే మన సంజయ్ అన్న అనుకున్నది సాధించడంలో నిద్రపోకుండా అభివృద్ధి కొరకై పాటుపడుతూన్నాడాని ఆయన అభినందించారు
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టు దగ్గర క్వాలిస్ బోల్తా నలుగురికి గాయాలు ఆస్పత్రికి తరలింపు




**రాయికల్ పట్టణం జనవరి 20 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టుకు వెళ్లే దారిలోని ఓ కాలువలో మంగళవారం క్యాలిష్ బ్రేకులు ఫెయిల్ అవడంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది స్థానికుల వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన సురేష్ అతని కుటుంబ సభ్యులతో అంజన్న దర్శనానికి వెళుతుండగా జేఎన్టీయూ సమీపంలో ఫెయిల్ అవ్వడంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది క్వాలిస్ లో 11 మంది ప్రయాణిస్తుండగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి వారిని కరీంనగర్ జగిత్యాల్ ఆసుపత్రులకు తరలించారు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనే సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**రాయికల్ పట్టణం జనవరి 20 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు సభకు సంబంధించిన ఏర్పాట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్ లతో కలిసి సభ స్థలాన్ని పరిశీలించారు
ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో పరిశీలించారు సభా వేదిక విద్యుత్ ఇతర ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సూచించారు
హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు మరుగుదొడ్లు నీడ సదుపాయాలు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రత ఏర్పాట్లు మరింత కట్టు తీట్టశీగా చేయాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు సభను సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు

## రాయికల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు విద్యుత్ బెల్ బహుకరణ



**రాయికల్ పట్టణం జనవరి 20( రిపబ్లిక్ న్యూస్)**
ఎంతోమందిని ఉన్నత పదవులపై తోలించిన పాఠశాలకు ప్రతి విద్యార్థులు నాలా చేయాలని తాను విద్యనాభ్యసించే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర బడి గంట మోగించడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బ్జేంకి రవీందర్ విద్యుత్ బెల్ ను అందజేశారు పాఠశాల సమయాన్ని ఆధారంగా బడిగంట స్వయంచాలశీకగా మొగేలా ఈ విద్యుత్ బెల్ ను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ తెలిపారు ఈ చర్యతో బోధనలో సమయపాలన మెరుగవడంతో పాటు సిబ్బందిపై భారం తగ్గుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పీ రాజశేఖర్, చెరుకు మహేశ్వర్ శర్మ,పి రమేష్, ఎండి రాజ్ మహమ్మద్, ఏ పద్మ, జి తరంగిణి, ఏ రజిత, ఎస్ శోభ, విద్యార్థులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా డిగ్రీ చేసిన నిరుద్యోగులకు శుభవార్త





**రాయికల్ పట్టణం జనవరి 20( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్లో కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలకు సంబంధించిన ఐదు నెలల ఉచిత శిక్షణకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగ బిసి ఎస్సి ఎస్టీ మైనార్టీ యువత దీనికి అప్లై చేయవచ్చు ఉచిత శిక్షణ వసతి భోజనము స్టడీ మెటీరియల్ పాకెట్ మనీ నోట్ బుక్స్ అందించబడును చివరి తేదీ 30 సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుంది మీ యొక్క బంధువులు స్నేహితులకు అవసరమైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయండి అని + నరేష్ డైరెక్టర్ ఎస్సీ స్టడీ సర్కిల్ జగిత్యాల జిల్లా శాఖ తెలిపారు కాంటాక్ట్ నెంబర్ 9959264770 ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు

## అధికారం కోసం కాదు అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న. ఊరు బాగుండాలి అంటే, కొత్త వారికి అవకాశం ఇవ్వండి.

**యువ నాయకురాలు. జెల్ల అశ్విని భాగయ్య (సాలు)**



**అందోల్ జనవరి 20 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపల్ లో బరిలోకి ఆరో వార్డు అభ్యర్థిగా జెల్ల అశ్విని అనే మీ ఇంటి ఆడబిడ్డ గా నీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె అన్నారు.
పూటకొక పార్టీ మారే వ్యక్తులకు అధికారం ఇస్తే వారు అభివృద్ధి చేయకుండా ఇస్తానుసారంగా ఎవరిస్తారు అని వారు అన్నారు. ఆరో వార్డ్ అభివృద్ధి జరగాలంటే నిరుపేదలకు ఇల్లు రావాలంటే మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను గెలిపిస్తే ప్రతి సమస్య మీద పోరాడి నిరుపేదలకు అందే పథకాలు కానీ డబల్ బెడ్ రూమ్ కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ పింఛన్ కానీ వీటి పైన పోరాడి ప్రజలకు అందేలా చూస్తానని జెల్ల అశ్విని ధీమా వ్యక్తం చేశారు.

## అందోల్ 8వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బరిలో బండల సంతోష్.



**అందోల్ జనవరి 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎంతో ఎదురుగా చూసిన రిజర్వేషన్లు ఉత్కంఠకు తెరపడింది. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మున్సిపల్ బరిలో పోటీ చేసే వారి రిజర్వేషన్ స్థానాలను ఖరారు చేస్తూ డ్రా తీశారు. ఆ డ్రాలో అందరినీ హవాక్కూ గురిచేసింది. అందోల్ జోగిపేట పరిధిలో 8వ వార్డ్ బరిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, త్రిషమ్మ ఆశీస్సులు నాకే ఉంటాయని బండల సంతోష్ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా చింతకుంట సాయికుమార్



**రాయికల్ పట్టణం జనవరి 20( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్ ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్ కోశాధికారిగా కడకుంట్ల జగదీశ్వర్ ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు సింగని శ్యాంసుందర్ సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్ కార్యవర్గ సభ్యులుగా గంగాధర్ సురేష్, కళ్ళెం శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు సయ్యద్ రసూల్, పర్యవేక్షకులుగా గుర్రాల వేణు, పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అందరు పాల్గొన్నారు

# శారదా ఫౌండేషన్ ద్వారా ప్రతిభకు ప్రోత్సాహకం.

## ముఖ్య అతిథిగా నర్రేడ్డితులసి రెడ్డి.






**ఓబులవారిపల్లి జనవరి 20 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి: మండల పరిధిలోని ఓబులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శారద ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకాలకు 20 సూత్రాల కమిటీ మాజీ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి రెడ్డి తులసి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1962లో ఓబులవారిపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ మూగ శంకర్ రెడ్డి స్వర్గీయ శ్రీమతి శారద పేరు మీద ఏర్పాటు చేసిన శారదా ఫౌండేషన్ ద్వారా 10 సంవత్సరాల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులను మండల స్థాయిలోఎంపిక చేసి 5వేల రూపాయల చొప్పున 11 మందికి గత ఏడాది వరకు అందివ్వడం జరిగినది,
అలాగే ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎన్ తులసి రెడ్డి 80 సంవత్సరాలకు వయసు పైబడిన ప్రొఫెసర్ శంకర్ రెడ్డి గురించి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను ఆయన విలువలను గుర్తుంచుకోవాలని విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు.
ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఉపన్యాసించారు. అలాగే 580 మార్కులకు పైబడి సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాలు అందివ్వడం జరిగినది,
అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, రాజంపేట ఇన్చార్జ్ పూల భాస్కర్ పెనగలూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొత్తురు అనిల్ కుమార్,రైల్వే కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలమురళి కృష్ణ, పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోశాల రమేష్, యూవజన నాయకులు యారాతి మణి కంట, యర్రతోట శివకుమార్, యారాతి మహేష్,పాల్గొని డాక్టర్ తులసి రెడ్డికి సన్మానం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గౌరీ శంకర్, శారదా ఫౌండేషన్ నిర్వాహకులు ఎర్ర బాపు శంకర్ రెడ్డి, శిరీష రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత వేణుగోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి రవికుమార్ తోపాటు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు అలాగే జడ్పీ హైస్కూల్ విద్యార్థులతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 6వ వార్డు లో బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డులు విస్తృత ఇంటింటి ప్రచారం.

**బిఆర్ఎస్ 6వ వార్డ్ ఇన్చార్జి రొయ్యల సత్యం.**

**అందోల్ జనవరి 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 6వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని మహిళలకు నాలుగు నెలల పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకుండా ఏదైతే ఐదు లక్షలు ఇస్తామని మాట ఇచ్చారు అది కూడా మర్చిపోయారని, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని పల్లె వెంకటరమణ అన్నాను అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని,రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుని ఇంటింటికి ప్రచారం చేసి ఓటర్లకు తెలియపరుస్తున్నారు. ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సమాధానం చెప్పమని అడగటం వాళ్ళ బాధ్యత అని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇచ్చిన మాట ప్రకారం ఒక తులం బంగారం ప్రతి ఆడబిడ్డకు ఎందుకు అందించలేరని కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని రొయ్యల సత్యం అన్నారు.

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):**
ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ




జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న

ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

# రాజ్యసభలో పలు బిల్లులు పెండింగ్

## జనాభా నియంత్రణ సహా 19 బిల్లుకు దక్కని మోక్షం

న్యూఢిల్లీ,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** రాజ్యసభలో 19 ప్రభుత్వ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 1992 నాటి జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లు కూడా ఉంది. రాజ్యసభ అనేది శాశ్వత సభ, ఇది ఎప్పటికీ రద్దు చేయబడదు. దాని సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండేళ్లకు పదవీ విరమణ చేస్తారు. లోక్‌సభ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు సభ రద్దయితే, అవి కూడా రద్దవుతాయి. రాజ్యసభలో పెం డింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడూ రద్దు కావు. రాజ్యసభ బులెటిన్ ప్రకారం.. ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో పురాతనమైనది రాజ్యాంగ (79 సవరణ) బిల్లు-1992. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబ నియమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిం చాలని, ప్రాథమిక విధుల్లో చిన్న కుటుంబ నియమాన్ని ప్రోత్సహించడం, స్వీకరించడం చేర్చాలని ప్రభుత్వ విధాన నిర్దేశక సూత్రాలను సవరించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ఎంపి లేదా ఎమ్మెల్యేను అనర్హులుగా ప్రకటించాలని కూడా ఇది ప్రతిపాదించింది. పెండింగ్ బిల్లుల్లో ఢిల్లీ అద్దె (సవరణ) బిల్లు-1997 కూడా ఉంది. ఇది అ÷-దదె నియంత్రణ చట్టాలను ఆధునీకరించడానికి ఉద్దేశించిన ఢిల్లీ అ÷-దదె చట్టం-1995ను సవరించడానికి ఉద్దేశించబడింది. కానీ అద్దెదారులు, భూస్వామి సమూహాల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. ప్రభుత్వం సీడ్ బిల్లు-2025 తీసుకు రావడానికి ప్రయత్నిస్తుండగా, పెండింగ్ బిల్లుల్లో సీడ్స్ బిల్లు-2004 ఉంది. ఇది అమ్మకం, దిగుమతి, ఎగుమతి కోసం విత్తనాల నాణ్యతను నియంత్రించడం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అంతర్రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి నియంత్రణ, సేవా పరిస్థితుల) సవరణ బిల్లు-2011 కూడా పెండింగ్‌లో ఉంది.యుపిఎ-2లో ప్రవేశపెట్టిన ఇతర పెండింగ్ బిల్లుల్లో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంబంధిత చట్టాలు (సవరణ) బిల్లు-2013, ఉపాధి మార్పిడి సవరణ బిల్లు-2013, పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్ వ్యవస్థీకరణ (మూడో) బిల్లు-2013 ఉన్నాయి.న్డిఎ పాలనలో ప్రవేశపెట్టిన పెండింగ్ బిల్లుల్లో అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాంలలో స్వయం ప్రతిపత్తి మండళ్ల ఆర్థిక, కార్యనిర్వాహక అధికారాలను పెంచడంతో ఈశాన్య ప్రాంతంలో గిరిజన స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన బిల్లు. ప్రవాస భారతీయుల వివా హ నమోదు బిల్లు-2019 వంటి బిల్లులు ఉన్నాయి. తాజాగా ది పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు-2020 పెండింగ్‌లో ఉంది.



# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

## విచారణలో దూకుడు పెంచిన ఇడి

## మూడు రాష్టాల్లో ఏకకాలంలో సోదాలు


తిరువనంతపురం**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):**
శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.



# జాతీయగీతాలపనకు నిరాకరణ

## తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్

చెన్నై,**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** : తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరగా అందుకు నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్‌భవన్ వెల్లడించింది.



# పాణ్యం నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి






**కల్లూరు ప్రతినిధి, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారంకల్లూరు అర్బన్ : 35వ వార్డు పరిధిలో ఉన్న వా= కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి
కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు మన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని సమగ్రంగా, క్రమపద్ధతిగా మరియు పారదర్శకంగా పూర్తిచేయడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించబడింది. పాణ్యం నియోజకవర్గంలో ప్రతి గ్రామ/ వార్డు / డివిజన్ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయడం ఈ కార్యక్రమపు ప్రధాన లక్ష్యం.గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పించి మంచి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు.. లక్షల సంఖ్యలో పార్టీ కమిటీల నిర్మాణం జరుగుతున్న ఈ సమయంలో, మీ అందరూ ఒక నిర్దిష్ట కాలపరిమితిలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి,సమర్థులైన నాయకులందరికీ సముచితమైన అవకాశాలు కల్పించాలి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, పాణ్యం నియోజకవర్గ అబ్జర్వర్ సూర్యప్రకాష్ రెడ్డి,మేయర్ బి.వై రామయ్య , డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక , వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, నియోజకవర్గం జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు, ఎంపీపీలు,మండలాల కన్వీనర్లు , వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# దావోస్‌లో ఐబీఎం చైర్మన్ తో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

**జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ ఐబీఎం (×దీవీ) చైర్మన్, సీఈవో అరవింద్ కృష్ణతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్, ప్రత్యేకించి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు పూర్తి సహకారం అందించాలని వారు ఐబీఎంను కోరారు. ఈ భేటీ ఫలప్రదంగా జరిగిందని, రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఇదే భేటీలో యువతకు కృత్రిమ మేధ (఑×)లో శిక్షణ ఇచ్చే అంశంపైనా చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం సిద్ధంగా ఉందని అరవింద్ కృష్ణ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 లక్షల మంది యువతకు అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు.ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) వార్షిక సదస్సులో భాగంగా చంద్రబాబు, లోకేశ్ బృందం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐబీఎంతో జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# శ్రీశైలం, దోర్నాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

**ఆలయ అభివృద్ధిపై అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష**

**సబ్ స్టేషన్ నిర్మాణం, భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై చర్చ**

**రథం తిరిగేందుకు వీలుగా పనులు త్వరితగతిన పూర్తికి ఆదేశం**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**నంద్యాల బ్యూరో, జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు శ్రీశైలం, దోర్నాల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలయ అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, శ్రీశైలం దేవస్థానానికి సంబంధించిన భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. అలాగే శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, అమ్మవార్ల రథం సులభంగా తిరిగేలా అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని స్పష్టం చేశారు. దోర్నాల వద్ద చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులు చేసిన విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. గిరిజన తండాలకు ప్రస్తుతం అమలులో ఉన్న సోలార్ విద్యుత్ తరహాలోనే వ్యవసాయ అవసరాలకూ విద్యుత్ అందించే విధానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి, మౌలిక వసతులు, గిరిజన సంక్షేమానికి సంబంధించిన అన్ని పనులు మూడు నెలల లోపు పూర్తయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు మంత్రితో కలిసి పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్

## అత్యవసర సమయాల్లో నగరాలకు తక్షణ విద్యుత్ సరఫరాకు కీలకంగా నిలవనున్న ప్రాజెక్ట్

## డిసెంబర్ నాటికి ప్రాజెక్టు ప్రారంభానికి లక్ష్యం -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా









**నంద్యాల బ్యూరో, జనవరి 20,(రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే దిశగా దేశంలోనే అతిపెద్ద 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సింగిల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (దీజుగూ) ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న భారీ బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, రాజుజ× డైరెక్టర్ శివకుమార్, డిప్యూటీ మేనేజర్లు శుభమ్ మిశ్రా, రోహిత్ చౌహాన్ సంబంధిత తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో 38.4 ఎకరాల విస్తీర్ణంలో SECI ద్వారా 600/1200 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్ట్ స్థాపనకు భారత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు నంద్యాల జిల్లాకు రావడం గొప్ప గౌరవమని, ఇది రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తుందని అన్నారు. డిసెంబర్ నాటికి ప్రాజెక్టును ప్రారంభించాలనే లక్ష్యంతో SECI ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. భారీ గ్రీన్ ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం వల్ల జిల్లా ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతుందని, తద్వారా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసిన జిల్లాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కూడా అదే దిశగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.SECI డైరెక్టర్ శ్రీ శివకుమార్ మాట్లాడుతూ, చాలా తక్కువ సమయంలో భూకేటాయింపు పూర్తిచేసి ప్రాజెక్టుకు అనుకూల వాతావరణం కల్పించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు సకాలంలో మంజూరు కావడంలో జిల్లా కలెక్టర్ సమర్థ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేయడంలో నంద్యాల జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, వేసవి కాలంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన నగరాలకు విద్యుత్ కోతలు లేకుండా తక్షణమే 1200 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడమేనని ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన శక్తుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, అవసరమైనప్పుడు విద్యుత్ నిల్వ చేసి, అవసరమైన సమయాల్లో గ్రిడ్‌కు సరఫరా చేసేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులో మరింత వేగవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పరిష్కరించాల్సిన కీలక అంశాలను SECI ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 665 కేవీ టవర్ల స్థల మార్పిడి, 765 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ మార్పిడి, ప్రాజెక్ట్ విస్తరణ కోసం అదనపు ప్రభుత్వ భూమి కేటాయింపు, అలాగే ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకునేందుకు అవసరమైన రహదారి సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటిపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇదే సందర్భంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను కూడా అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, పీక్ అవర్స్‌లో విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించడం, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంపొందించడం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో కూడా నిరాఘాటంగా విద్యుత్ అందించే సామర్థ్యం ఈ ప్రాజెక్ట్‌కు ఉందని, కాలుష్యరహిత గ్రీన్ ఎనర్జీ పరిష్కారంగా ఇది భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్/బనగానపల్లె ఇన్‌చార్జి ఆర్డీఓ నరసింహులు, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాషా, నేడ్కాప్ అధికారి వీరేంద్రతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలు చేపట్టండి- ఎంపీపీ సంజీవ రెడ్డి

## వీఆర్వో, గ్రామ సర్వేయర్లు ప్రజలకు అందుబాటులోకి రావాలని ఫిర్యాదు



**బండి ఆత్మకూరు, జనవరి 20,( రిపబ్లిక్ న్యూస్ ) ;-** మండలంలోని 20 గ్రామపంచాయతీలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రదాన సమస్య దోమల బెడద అని అన్నారు. దోమల బెడద నివారణ కోసం పంచాయతీ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని సచివాలయంలో పనిచేస్తున్న వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు సచివాలయంలో అందుబాటులో ఉండడం లేదని చిన్న దేవలాపురం గ్రామ సర్పంచ్ ఆవులపాటి మధుసూదన్ చౌదరి సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పరమైన సమస్యలు తీర్చడంలో విద్యుత్ శాఖ వెనుకబడిందని వెంటనే ఇలాంటి పరిస్థితి నుండి చక్కదిద్దుకోవాలని సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ కడమల కాలవ గ్రామ సచివాలయం, ఆర్ఎస్కే లో సిబ్బంది కొరతతో ఎరువుల పంపిణీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని అలాంటి పరిస్థితులు లేకుండా వ్యవసాయ శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రామపంచాయతీలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని కొన్నిచోట్ల ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ సిబ్బంది అధికారులు సమన్వయంతో పనిచేయాలని సభలో తీర్మానించడం జరిగింది. అంతేకాకుండా వయోజన విద్య సూపర్వైజర్ శ్రీనివాసులు వయోజన విద్య ద్వారా మండలంలోని డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు ప్రతి ఒక్కరూ వయోజన విద్య నేర్చుకోవాలని దానికి తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సంఘాలు అభ్యుదయక భావాలు గల వ్యక్తులు ఆయా గ్రూపుల్లో ఉచితంగా విద్య నేర్పి సహకరించాలని కోరారు. ఈ విద్యా విధానం సంపూర్ణం కావాలంటే అందరూ సహకరించాలని పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు గ్రామస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నివేదిక ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ ఎంపీడీవో గాయత్రి పి ఆర్ ఏ ఈ వెంకట రాముడు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ లక్ష్మీ నరసింహ, పశు వైద్యాధికారి అనూష, ఉపాధి హామీ ఏపీవో వసుధ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సర్పంచులు షేక్ షబ్బీర్ అహ్మద్, కాలూరి శ్వేతకుమారి, రామచంద్రుడు ఆవులపాటి మధు సూదన్ చౌదరి, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి కవితా పోటీల్లో నంద్యాల రచయితకు ద్వితీయ బహుమతి

## నంద్యాల కవికి ద్వితీయ బహుమతి



**నంద్యాల జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్) :** రవళి మాస పత్రిక మరియు శ్రీ రాయపోలు సత్యప్రసాద్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీల్లో నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఆయన రాసిన "చూపుడు వేలి ప్రశ్న" అనే కవితకు ఈ గౌరవం దక్కింది. ఈ పోటీల వివరాలను రవళి పత్రిక నిర్వాహకులు రాము వెల్లడిస్తూ.. దేశవ్యాప్తంగా దాదాపు 800కు పైగా కవితలు వచ్చాయని తెలిపారు. వాటిలో అత్యుత్తమమైన 9 కవితలను ఎంపిక చేశామని, అందులో కొప్పుల ప్రసాద్ కవిత ద్వితీయ స్థానంలో నిలిచి నగదు బహుమతికి ఎంపికైందని ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నంద్యాల పేరును చాటిన కొప్పుల ప్రసాద్ ను పలువురు సాహితీ మిత్రులు,, న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర మరియు పలువురు తెలుగు పండితులు, పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన సదస్సు




**నంద్యాల జనవరి 20 (రిపబ్లిక్ న్యూస్) :** బాల్య వివాహ ముక్తుభారత్ 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని స్థానిక సీఎస్ఐ చర్చికి సంబంధించినటువంటి పాస్టర్ల అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం బిషప్ సంతోష్ ప్రసన్న రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది దీనిలో నంద్యాల జిల్లాకు సంబంధించిన వంటి పాస్టర్ లందరికీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి డి స్వప్న ప్రియదర్శిని బాల్యవివాహాల చట్టం గురించి వాటి వలన జరిగే అనర్థాల గురించి అలాగే పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలకైనాకూడా 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయవలసిందిగా తెలిపారు .అలాగే వచ్చిన పాస్టర్లు అందరూ తమ తమ పరిధిలో ప్రజలందరికీ ఈ సమాచారం అందించవలసిందిగా కోరారు అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సభ్యులు నంద్యాల సీఎస్ఐ చర్చికి సంబంధించినటువంటి ట్రెజరీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అలాగే హెరడ్స్ ఎన్జీవో సంబంధించినటువంటి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాల్య వివాహాలు రూపుమాపాలి



**బండి ఆత్మకూరు, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్) ;-** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బాల్యవివాహాల ముక్తాభారత్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మంగళ వారం బాలల పరిరక్షణ ఎల్పిపిఓ ఎం.సుదర్శన్ రెడ్డి, సమన్వయకర్త ఓబులమ్మ కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తయారు చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు జరగకుండా దేవాలయ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఇక్కడ పనిచేసే సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నారని తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ కోరారు .బాల్యవివాహాలు చేసిన వారిపైన ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా క్రిమినల్ నేరాలుగా పరిగణింపబడుతుందని తెలిపారు. బాల్యవివాహాల వల్ల అనేక సమస్యలు ఉన్నాయని అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయించిన వయస్సు ప్రకారం వివాహాలు చేయాలని అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త ను పరామర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 20, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త గుర్రాల చెన్నారెడ్డి బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగి కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూన్నారు.. విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చెన్నారెడ్డి ని పరామర్శించి, గుర్రాల చెన్నారెడ్డి ప్రస్తుత పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com